ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -107 | పేజీలు - 08 | వెల - 03/- | మంగళవారం 29 జూలై 2025

# కలిసి నిర్మిద్దాం రండి

## సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు

**గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు**

**సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం**

**గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ పోర్టుల్లో సహకరించండి**

**సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన**

**బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం**





అమరావతి,**జులై 28 (రిపబ్లిక్ న్యూస్)** గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం మిగతాది 2లో...

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

**మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది**

**ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి**

**పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీశాం**

**మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం**

**లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్**



న్యూఢిల్లీ,**జులై 28 (రిపబ్లిక్ న్యూస్)**ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.మిగతాది 2లో...



# ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదు

**పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన**

**ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందన్న కేంద్రం**

**రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్న**

**లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర జల్ శక్తి శాఖ**

పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు తెలియజేసింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్ శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.మిగతాది 2లో...

# 'ఆపరేషన్ మహాదేవ్'..

## ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం

**ధృవీకరించిన ఆలిండియా రేడియో వెబ్‌సైట్**

**నెల రోజుల నుంచి ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల గాలింపు**

**పకడ్బందీ ప్రణాళికతో ముగ్గురిని మట్టుబెట్టిన భద్రతా బలగాలు**





శ్రీనగర్,**జులై 28 (రిపబ్లిక్ న్యూస్)** జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది.మిగతాది 2లో...

## రాయలసీమ రతనాల సీమ గా చేయడమే బిజెపి లక్ష్యం.



...కృష్ణా,గోదావరి మిగల జలాల సమస్య పరిష్కారం చేస్తాం.

...తెలంగాణా బి.అర్.ఎస్.నాయకులు ప్రాంతీయ విభేదాలు సృష్టించడానికి ప్రయతిస్తున్నారు.

...రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం.

-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్.

# గిన్నిస్ బుక్ లో ఎక్కిన 'మెగా పీటీఎం'...

**టీచర్లకు అంకితం ఇచ్చిన మంత్రి నారా లోకేశ్**

**53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్**

**విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో కలిపి మొత్తం 1.5 కోట్ల మంది హాజరు**

**గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్**



# రాష్ట్రపతినికలుద్దాం

## బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రం మీద ఒత్తిడి పెంచుదాం..

**ఆగస్టు 5న పార్లమెంటులో వాయిదా తీర్మానాలు**

**కార్యాచరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం**

**బీజేపీ బీసీ ఎంపీలూ బిల్లుల ఆమోదానికి సహకరించండి**

**అసెంబ్లీలో మద్దతిచ్చి.. ఢిల్లీలో మోకాలడ్డుతున్న బీజేపీ**

**ఆమోదించినప్పుడు పరిమితి గురించి తెలియదా!?**

**మీడియాతో మంత్రులు పొన్నం, వాకిటి, కొండా సురేఖ**

**ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి తరలి రావాలని పిలుపు**




హైదరాబాద్, **జులై 28 (రిపబ్లిక్ న్యూస్)** : బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు కార్యాచరణను ఖరారు చేసింది. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో చేపట్టాల్సిన కార్యాచరణకు ఆమోదం తెలిపింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఆగస్టు ఐదో తేదీన పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంటు ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రూ.2 లక్షల రుణం

డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణ సదుపాయం

ఇప్పటికే కొన్ని జిల్లాల్లో మంజూరైన రుణాలు

నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్ల మంజూరు



# రాయలసీమ రతనాల సీమ గా చేయడమే బిజెపి లక్ష్యం.

**...కృష్ణా,గోదావరి మిగల జలాల సమస్య పరిష్కారం చేస్తాం.**

**...తెలంగాణా బి.అర్.ఎస్.నాయకులు ప్రాంతీయ విభేదాలు సృష్టించడానికి ప్రయతిస్తున్నారు.**

**...రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం. -బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్.**

**నంద్యాల జూలై 28( రిపబ్లిక్ న్యూస్) :**

రాయలసీమ రతనాల సీమగా చేయడమే బిజెపి లక్ష్యమని,నీటి సమస్యలు పరిష్కరించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణం సౌజన్య కన్వెన్షన్ హాల్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ రాయలసీమను రతనాల సీమగా చేయడమే బిజెపి పార్టీ లక్ష్యం అన్నారు.రాయలసీమ నీటి సమస్యను పరిష్కరించి రాయలసీమ ను సస్యశ్యామలం చేస్తామన్నారు .కృష్ణా,గోదావరి మిగులజలాల సమస్య బిజెపి పరిష్కారం చేస్తుందన్నారు. ట్రిబ్యునల్, నికరజలాలు, అభ్యంతరాలు, నీటి హక్కులను ఎవరికి ఇబ్బందులు కలగకుండా బిజెపి పార్టీ చూస్తోందన్నారు.తెలంగాణా ప్రాంతంలో బి.అర్.ఎస్ పార్టీ నాయకులు నీటి సమస్యలను ప్రాంతీయ వేగంగా మలచడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రాయలసీమ ప్రాజెక్టులు,మిగల జలాల ప్రతిపాదన తెచ్చేవిదంగా బిజెపి కృషి చేస్తుందని అన్నారు.రాయలసీమ సస్యశమలమైన ప్రాంతంగా అభివర్ణించారు.తెల్ల దొరలను గడ,గడ లాగించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి సాహసాలు చేసిన గడ్డ అని కొనియాడారు.బ్రిటిష్ పాలకుల చేతి ఉరి కొయ్యకు 9 నెలలు వేలాడదీసిన చరిత్ర రాయలసీమ అన్నారు.దేశ వ్యాప్తంగా హైందవ,హిందూ సంప్రదాయం స్వరాజ్యం కోసం ఛత్రపతి శివాజీ భవాని మాత అనుగ్రహం కోసం తపసూచేసిన శ్రీశైలం లో అమ్మవారు అనుగ్రహించి శివాజీకి స్పూర్తి ఇస్తూ ఖడ్గం బహుకరించారు చరిత్ర చెపుతుందని అన్నారు.అలాంటి చరిత్ర కల్గిన రాయలసీమలోని నంద్యాల కు మరో ప్రత్యేకత ఉందని రాష్ట్ర పతి,దేశ ప్రధానులను చేసిన ఘనత ఉందన్నారు.రాయలసీమ నీటి సమస్యలు ,ప్రాజెక్టులు,మిగల జలాల సమస్యలు పరిష్కారం పార్టీ కృషిచేస్తుందని అన్నారు.దేశం అదృష్ట కాలం



నడుస్తోందన్నారు.ప్రపంచం అంతా ప్రపంచనాయకుల కంటే ఆదరణ కల్గిన నాయకుడు ప్రధాని మోదీ అన్నారు.మోదీ సుపరిపాలనతో ఆర్థిక వృద్ధి నాల్గవ శాతం నుంచి మూడవ శాతానికి వచ్చే విధంగా బిజెపి ప్రభుత్వం చూస్తోందన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎందరో త్యాగమూర్తుల బలిదానాలు,జైళ్లకు వెళ్లి పోరాటాలు చేసి బిజెపి పార్టీలో ఉన్న సామాన్య మైన కార్యకర్తలు అటల్ బీహార్ వాజ్ పాయ్,నరేంద్ర మోదీ ప్రధానులు అయ్యారన్నారు.క్రమశిక్షణ,కార్యకర్తల బలంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రులు, తదితర పదవులు వచ్చాయన్నారు.బిజెపి పార్టీలో ప్రతి మూడేళ్లకు రాష్ట్ర అధ్యక్షులు ఇతర కమిటీలు ఎన్నికలు జరగడం బిజెపి కి దక్కుతుందన్నారు.సాధారణమైన కార్యకర్తగా ఉన్న నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి లభించిందన్నారు.రాయలసీమ ప్రత్యేకత ఏమంటే విభజన లో భాగంగా కర్నూలు డిక్లరేషన్ ప్రకారం హై కోర్ట్ అంటే బెంచ్ తో పాటు ట్రిమేన్ జడ్జి,స్టీల్ ప్లాంట్,ఫ్యాక్టరీలు,ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.నూతన విధానం ద్వారా స్క్రబ్ నుంచి స్టీలు తయారు చేసే ఆలోచన చేస్తుందన్నారు. బిజెపి 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి చెందిందన్నారు.కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మరుగుదొడ్లు,రోడ్లు,కాల్వలు,విధి దీపాలు,ఉచిత రేషన్,ఉచిత గ్యాస్,బ్యాంక్ అకౌంట్స్,సోలార్,57 లక్షల ఇళ్లు మంజూరు,రహదారులు, ఎల్ఈడీ లిట్,రైతు భరోసా,అంగం వాడి,సచివాలయలు,14,15 ఫైనాన్స్ నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి ప్రజల కళ్ళకు కట్టినట్టు చూపించారన్నారు.రామ మందిరం 500 ఏళ్ళ కళ సాకరమైందన్నారు.పాకిస్తాన్,చైనా కబడ్డర్ అంటూ సర్జికల్ స్ట్రైక్,ఆపరేషన్ సిందూర్ తో ముష్కరులను అంతం చేసిన విషయాన్ని గుర్తుచేశారు.భారత అణ్వాయుధాల్లో బ్రహ్మోస్ పోషించిన పాత్రకు అన్ని దేశాలు బ్రహ్మో కొనుగోలుకు 30 వేల కోట్లు ఆర్డర్లు వచ్చాయన్నారు.విదేశాల్లో ఉన్న భారతీయులు గర్వంగా చెప్పుకుంటున్నారు మేము భారతీయులమని చెప్పడానికి కరణం ప్రధాని మోదీ అన్నారు.దేశవ్యాప్తంగా బిజెపి నంబర్ వన్ స్థానానికి చేరుకోవడానికి ప్రతి కార్య కర్త సైనికుడిలా పనిచేయాలన్నారు.స్థానిక సంస్థల బలోపేతమే బిజెపి ధ్యేయం అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

**(మొదటి పేజీ తరువాయి)**

ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు



ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# గిన్నిస్ బుక్ లో ఎక్కిన 'మెగా పీటీఎం'...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ (%SMC%) సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం 15.2 మిలియన్ల (1.5 కోట్లు) మంది ఈ అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగులో భాగమయ్యారు.జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మెగా పీటీఎంని విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మిళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు.

**(మొదటి పేజీ తరువాయి)**

# కలిసి నిర్మిద్దాం రండి

అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు.

# 'ఆపరేషన్ మహదేవ్'..

ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

# రాష్ట్రపతినికలుద్దాం

రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఆగస్టు 6న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే, ఆగస్టు ఏడో తేదీన ముఖ్యమంత్రితోపాటు మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించాలని నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకు ముఖ్యమంత్రి సహా లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత, రాజ్యసభ పక్షనేత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. నాలుగున్నర గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చర్చించారు.అనంతరం మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరిలతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. "రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుటుంబాలవారీగా సర్వే చేశాం. సర్వే నివేదికను సబ్ కమిటీ ద్వారా పరిశీలింపజేశాం. ఏడాదిలోపులోనే క్యాబినెట్ కూడా దానిని ఆమోదించింది. ఆ తర్వాత మార్చిలో.. స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను అన్ని పార్టీల సహకారంతో శాసనసభలో ఆమోదించాం. వాటిని మార్చి 22న గవర్నర్ ఆమోదం కోసం పంపాం. మార్చి 30న గవర్నర్ వాటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అదే సమయంలో, పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తూ ఈనెల 10న ఆర్డినెన్స్‌ను తయారు చేసి, 14న గవర్నర్‌కు పంపించాం. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపినందున.. ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదించాల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశాం. దీనిని కూడా ఆయన రాష్ట్రపతికి పంపించినట్లు మాకు సమాచారముంది. తప్పకుండా సానుకూల నిర్ణయం వస్తుందని వేచి చూస్తున్నాం" అని పొన్నం ప్రభాకర్ వివరించారు. అందుకే మూడు రోజులపాటు ఢిల్లీలో ఉండి, రాష్ట్రపతిని కలవాలని క్యాబినెట్‌లో నిర్ణయించామని తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, పార్టీకి చెందిన 100 మంది ఎంపీలం రాష్ట్రపతిని కలవాలనుకుంటున్నామని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులందరం ఢిల్లీకి వెళు తున్నామని, బీసీ మేధావులు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. 42% రిజర్వేషన్లు ఆశించే ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.2 లక్షల రుణం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం' లబ్ధిదారులకు మరో శుభవార్త.. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఈ రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో లబ్ధిదారులకు రుణం మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ప్రభుత్వం తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4,16,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. లబ్ధిదారులకు అందించాల్సిన రూ.5 లక్షలను విడతల వారీగా విడుదల చేస్తోంది. పునాది వరకు నిర్మిస్తేనే తొలి విడత సాయంగా రూ.లక్ష జమ చేస్తోంది. అయితే, ఈ పథకానికి ఎంపికైనప్పటికీ పునాది నిర్మించుకునేందుకు ఆర్థిక వెసులుబాటు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అలాంటి కుటుంబాలకు చెందిన మహిళలు స్వయం సహాయక గ్రూపుల్లో సభ్యులుగా ఉంటే రుణం అందజేస్తోంది.

# ప్రాజెక్టు పనులను ఇంకా చేపట్టలేదు

సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర జల సంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసినట్లు పార్లమెంటుకు తెలిపింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

# అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది

## సుపరిపాలనంటూ ప్రజల వద్ద అసత్య ప్రచారాలు -మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం కార్పోరేషన్,జులై 28 (రిపబ్లిక్ న్యూస్ ):** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేసిందని రీ కాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో భాగంగాతాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు చంద్రబాబు మాటలు విని మోసపోయామని ప్రజలు చెపుతుండటమే నిదర్శనమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 38,39వ డివిజన్ ల పరిధిలో నిర్వహిస్తున్న రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం,గత వైసీపీ ప్రభుత్వంలో అమలు అయిన సంక్షేమ పథకాలను రద్దు చేయడం వల్ల ఆయా కుటుంబాలు ఎంత నష్టపోయింది క్యూ ఆర్ కోడ్ ద్వారా వివరించారు.అనంతరం మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తామని హామీ



ఇస్తే ఓట్లు వెస్తామని రెట్టింపు ఇవ్వకపోగా ఉన్న పథకాలే రద్దు చేశారని ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో వైసీపీ పాలనలో సంక్షేమ క్యాలెండర్ ఇచ్చి వాటి మేరకు ప్రతి నెలా ఏదో ఒక పథకం అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు.నేడు పింఛన్లు,అరకొరగా తల్లికి వందనం ఇచ్చినా సుపరిపాలన అంటూ ప్రజల వద్దకు వెళ్తూ అసత్య ప్రచారాలు చేసుకుంటూ కాలం



గడుపుతున్నారని విమర్శించారు.వైసీపీ హయాంలో 38వ డివిజన్ పరిధిలో రూ. 2.5 కోట్లు,39వ డివిజన్ పరిధిలో రూ. 3కోట్లతో ప్రధాన రహదారితోపాటు అంతర్గత రోడ్లు,డ్రైనేజీల అభిరుద్ధి చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,మైనార్టీ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ ఖాజా,వైసీపీ నాయకులు ఏ1రఫీ,నాగరాజు,రియాజ్,పద్మావతి,నందిని,హిదయతుల్లా,సురేష్,పెద్దన్న,కాకర్ల శీనా, నాగార్జున, హరి,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కుందూ నది పై నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయలేక

# చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

**గత 8 సంవత్సరాల నుండి కొన సాగుతున్న కుందు బ్రిడ్జి నిర్మాణం**

**ప్రమాదం జరిగి శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి కూలిపోతే మంత్రిఎన్ఎండి ఫరూక్ పూర్తి బాధ్యత వహించాలి**

**నంద్యాల జులై 28( రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలోని కుందూ నది వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు ఎనిమిదేళ్ళుగా కొన సాగుతుండగా, ఇప్పటివరకు పూర్తి కాకపోవడం బాధాకరమని ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ కమిటీ ఖండించింది. సోమవారం ఎస్డిపిఐ నేతల ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ కుందూ నది నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిపి 8 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పూర్తి చేయకపోవడం అన్యాయమని, ఇది ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వర్షాకాలంలో ప్రజల ప్రాణాలతో ఆటలాడాల్సి వస్తోందని, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రాణాపాయ స్థితిలో బ్రిడ్జి దాటి వెళ్లాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా గత ఆరు నెలలలోనే పద్మావతి నగర్ నుండి ప్రారంభించిన రోడ్డు పనులు పూర్తి చేసిన ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుండి తమ పాత ప్రభుత్వమే మొదలెట్టిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోవడం బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని, నిర్మాణం పూర్తి చేయడం చేతకాకపోతే వెంటనే పాత బ్రిడ్జి పై




రాకపోకలను నిషేధించి ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులను కోరారు ఎస్ డి పి ఐ అధ్యక్షులు వి హనీఫ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామన్న ఈ టిడిపి నాయకులు సంవత్సరం పూర్తయినా కూడా ఇప్పటివరకు ఒక ఇటుక కూడా అక్కడ పెట్టలేకపోయారని ఇది వారి చేతకానితనానికి ఒక ఉదాహరణ అని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తూ,లేకపోతే బహుళ పరమాణి నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ నాయకులు మాజీద్ ఖాన్, ఈశ్వర్ రెడ్డి,హబీబుల్లా, సనావుల్లా, వాహిద్, అజరుద్దీన్,అత్తర్ హుస్సేన్,అబ్దుల్ జలీల్,సుల్తాన్, జమాల్ బాషా, రిజ్వానాలం ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ హుందాగా ప్రవర్తించాలి

### - మంత్రి ఎన్ ఎండి ఫరూక్ ఎన్డీఏతోనే సుపరిపాలన

### బనకచర్ల ప్రాజెక్ట్ కు బండి ఆత్మకూరు మండలం నుంచే పునాది

### ఎర్రగుంట్ల గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డాతో కలిసి మంత్రి పర్యటన





**బండి ఆత్మకూరు, జులై 28, (రిపబ్లిక్ న్యూస్):-** మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి హుందాగా ప్రవర్తించాలని రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఫరూక్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు దూదేకుల సిద్దయ్య, సీనియర్ నాయకులు సేగిరెడ్డి రమణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోవిందరెడ్డిలు ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మహిళలతో సహా భారీగా పాల్గొన్నారు. ముందుగా మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిలు ఇంటింటికి తిరిగి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై వారు ఆరా తీశారు. అనంతరం గ్రామ సెంటర్లో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ చిన్న వయసులో జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రజలు అవకాశం కల్పించారని.. కానీ ఆయన గత ఐదేళ్లలో దుర్మార్గపు పాలన సాగించారని ధ్వజమెత్తారు. దీంతో ఆయనకు ప్రజలు మళ్ళీ బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక యజ్ఞంలో చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి అప్పుడప్పుడు రోడ్డు పైకి వచ్చి వారి అంతు చూస్తా.. వీరి ఎంత చూస్తా.. పోలీసుల గుడ్డలు ఉడదీస్తా అంటూ దిగజారి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. కర్నూలు జిల్లా వెనకబడిన ప్రాంతం కావడంతో పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఓర్వకల్లుకు పరిశ్రమలు తీసుకువస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బనకచర్ల ప్రాజెక్టుకు గతంలో బండి ఆత్మకూరు మండలం నుంచే పునాది పడిందనీ మంత్రి తెలిపారు. గతంలో ఈ ప్రాంతం కరువు ప్రాంతంగా ఉండేదని అలాంటి సమయంలో తాను ఎమ్మెల్యేగా ఉండి అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దగ్గరికి బండి ఆత్మకూరు మండల ప్రజలను బారీగా తీసుకువెళ్లి కరువు పరిస్థితుల గురించి వివరించడం జరిగిందన్నారు. ఆ క్రమంలో ఎన్టీ రామారావు కరువు పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు అప్పటి ఇంజనీరు శివరామకృష్ణ అనే ఆయనతో చర్చించి సాగునీరు అందించేందుకు ఉండే మార్గాలను పరిశీలించాలని సూచించారు. తర్వాత ఆనాటి ఎమ్మెల్యే బుడ్డా వెంగళ రెడ్డి చొరవతో బనకచర్ల వద్ద కాల్వకి డైవర్షన్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి నిప్పుల వాగుకు నీటిని మళ్లించి నిప్పుల వాగు ద్వారా సంత జూటూరు పికప్ ఆనకట్ట వద్ద మళ్లీ కేసీ కెనాల్ కు, అక్కడి నుంచి కుందూ నదికి నీళ్లు తరలించడం జరిగిందన్నారు. దీంతో ఇక్కడి ప్రాంత ప్రజలకు సాగు నీరు అందించామన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతానికి నాలుగు విధాలుగా సాగునీరు అందుతుందని వివరించారు. దీంతో ఈ ప్రాంతం సస్య శ్యామలమైందని మంత్రి తెలిపారు. తర్వాత ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు కళ్ళు లేని కబోదుల్లా తయారయ్యారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. అయినప్పటికీ వారు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ, 18 సంవత్సరాలు పైబడి 59 సంవత్సరాలలోపు ఉన్న మహిళలకు నెలకు రూ 1500 కూడా ఇచ్చి తీరతామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం సాగునీరు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులకు యూరియా కొరత ఉందని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పొగాకు రైతుల వివరాలు సేకరించాలని స్థానిక నాయకులకు ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పై మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని.. తాను నియోజకవర్గ అభివృద్ధిపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. అనంతరం స్థానిక మైనార్టీలతో కలిసి మసీదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, బొల్లవరం మల్లేశ్వర రెడ్డి,కంచర్ల సురేష్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యులు భరద్వాజ శర్మ, మనోహర్ చౌదరి, బైరెడ్డి సుబ్బారెడ్డి,చిన్న లింగారెడ్డి,అల్లే ఈశ్వర్ రెడ్డి, అల్లే చెన్నారెడ్డి, గ్రామ సర్పంచ్ కాలూరి శ్వేత కుమారీ,సుబ్బ లక్ష్మయ్య, బుగ్గ రాముడు, జాకీర్ ఖాన్, కలూరి ప్రసాద్,వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఎఐ కంపెటెన్సీ సెంటర్‌ను కర్నూలు. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ప్రారంభించారు






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 28)**స్థానిక ప్రతిభను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన ముందడుగుగా ఈల్డ్ కార్ప్ మరియు అసోఫ్టెక్ కన్సల్టింగ్ సంయుక్తంగా కర్నూలులోని. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో గ్లోబల్ ఎఐ కంపెటెన్సీ సెంటర్‌ను. ప్రారంభించారు ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న ప్రేరణ కర్నూలుకు చెందిన చెందిన ఇద్దరు ప్రముఖులు ఎల్లియన్స్ కార్ప్ సీఈఓ రమేష్ కుమార్ మరియు ఆస్పోటెక్ కన్సల్టింగ్ సీఈఓ రఘు. వీరిద్దరూ తమ స్వస్థలానికి సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించారుఈ సెంటర్ ద్వారా బీటెక్ విద్యార్థులు మరియు యువ నిపుణులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ (రాపా), మరియు ఏజెంటిక్ ఎఐ వంటి ఆధునిక ప్రాక్టికల్ స్కిల్స్ నేర్పించబడతాయి గ్లోబల్ ఇండస్ట్రీ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా రూపొందించబడిన ఈ కోర్సులో ప్రాక్టికల్ ట్రైనింగ్, నిజమైన క్లయింట్లతో లైవ్ ప్రాజెక్ట్ అనుభవం, ఆధునిక ల్యాబ్‌లు, మరియు మార్గదర్శనం.తాత్త్విక చదువుతో పరిశ్రమల మధ్య అంతరాన్ని తొలగించడమే లక్ష్యంగా, ఈ సెంటర్ విద్యార్థులు సిద్ధంగా ఉండేందుకు, కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం కలిగించేందుకు, మరియు స్టార్టప్ సంస్కృతిని వేదికగా. దీనివల్ల కర్నూలు ను దక్షిణ భారతదేశంలో ఒక ప్రముఖ ఎఐ హబ్‌గా తీర్చిదిద్దాలన్న విశాల దృష్టికోణం. తో ఈ ప్రారంభం దక్షిణ భారతదేశంలో భవిష్యత్‌కు తగిన టాలెంట్‌ను అభివృద్ధి చేసే దిశగా ఒక శుభ ప్రారంభం ఇంకా.దయచేసి సందర్శించండి www.ealliancecorp.com లేదా info@ealliancecorp.com కు మెయిల్ చేయండి .

## కాకతీయ హై స్కూల్ విద్యార్థి సిల్వర్ పథకం సాధించిన దివ్యశ్రీ



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 28,(రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థి హుసేనాపురం గ్రామానికి చెందిన దివ్యశ్రీ తైక్వాడ పోటీలలో ప్రతిభ చూపించినట్లు మాస్టర్ వెంకటేశ్వర్లు కోచ్ నాగన్న తెలిపారు, విజయవాడలోని రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జులై 25 నుండి 29 వరకు నిర్వహించిన జాతీయస్థాయి తైక్వాడ పోటీల్లో సిల్వర్ పథకం సాధించారని తెలియజేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవిక, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు దివ్యశ్రీని అభినందించారు

## కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతి సెక్రెటరీ, స్వాతి,



**శాంతిపురం ( రిపబ్లిక్ న్యూస్) జూలై 28** శాంతిపురం సర్కాల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని ఉద్దేశంతో ఇరుకుగా ఉన్న కూరగాయల దుకాణాలను కొంచెం పక్కకు తరలించడం జరిగింది. మండల అభివృద్ధికి మరియు ప్రజలకు ఇబ్బందిగా కలగ కూడదని ఉద్దేశంతో ప్రత్యక్షంగా సామరస్యంగా, సమస్య తలెత్తకుండా ఉత్సాహంతో పని చేసిన పంచాయతీ సెక్రెటరీ, స్వాతి,కి ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి గోపాల చారి మరియు వ్యాపారస్తులు మరియు నాయకులు పాల్గొనడం జరిగినది,స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

## నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఉమా హారతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై29రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నూతన సబ్ కలెక్టర్ ఉమా హారతి బాధ్యతలు స్వీకరించారు.ఇదివరకు పనిచేసిన ఆర్డీవో అశోక్ చక్రవర్తి నుంచి సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులను ఆర్డీవో, సబ్ కలెక్టర్కు పరిచయం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఖేడ్: దరఖాస్తులు నేరుగా ఇవ్వొచ్చు:సబ్ కలెక్టర్ నారాయణఖేడ్ డివిజన్ ప్రజలు తమ సమస్యల దరఖాస్తులను నేరుగా తనకు ఇవ్వవచ్చని సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఖేడ్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్నప్పటికీ తన కార్యాలయానికి వచ్చి తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఆమె వెంట ఆర్డీఓ అశోక్ చక్రవర్తి ఉన్నారు.ఖేడ్: దరఖాస్తులు నేరుగా ఇవ్వొచ్చు:సబ్ కలెక్టర్ ఖేడ్ డివిజన్ ప్రజలు తమ సమస్యల దరఖాస్తులను నేరుగా తనకు ఇవ్వవచ్చని సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఖేడ్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్నప్పటికీ తన కార్యాలయానికి వచ్చి తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఆమె వెంట ఆర్డీఓ అశోక్ చక్రవర్తి ఉన్నారు.

**దరఖాస్తులు నేరుగా ఇవ్వొచ్చు:** సబ్ కలెక్టర్ ఖేడ్ డివిజన్ ప్రజలు తమ సమస్యల దరఖాస్తులను నేరుగా తనకు ఇవ్వవచ్చని సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఖేడ్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్నప్పటికీ తన కార్యాలయానికి వచ్చి తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఆమె వెంట ఆర్డీఓ అశోక్ చక్రవర్తి ఉన్నారు.నారాయణఖేడ్కు పూర్వ వైభవం..!ఖేడ్కు పూర్వ వైభవం రానుంది. సబ్ కలెక్టర్గా ఉమా హారతి బాధ్యతలు స్వీకరించరు. 2016లో నారాయణా ఖేడు రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేశారు. అంతకు ముందు %ూ=ఞ% ఆర్డీఓ పరిధిలో ఉండటంతో ఏ చిన్న పనికైనా జిల్లా కేంద్రం వెళ్లాల్సి వచ్చేది. %ూ=ఞ% 85 కిమీ ఉండడంతో ప్రజావాణి, ఇతర సమస్యలపై కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు ప్రజలు అష్టకష్టాలు పడుతూ వెళ్లేవారు. ఇప్పుడు సబ్ కలెక్టర్ నియామకంతో ఆ సమస్యలు తీరనున్నాయి.

## ఆగిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం... కలెక్టర్ కు ఫిర్యాదు...




**మెట్టుపల్లి :జగిత్యాల జిల్లా (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం బండలింగపూర్ గ్రామానికి చెందిన అల్గొట్ లక్ష్మి అనే మహిళ తన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఆగిపోయిందంటూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అనేక సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక అద్దేకుంటూ జీవనం సాగిస్తున్నానని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ఇల్లు రావడంతో నాకున్న పాత స్థలం ఇంటి నెంబర్ 7-48 లో ఇంటి నిర్మాణం చేపడుతుండగా ఇదే గ్రామానికి చెందిన రెడ్డవేణి మహేష్ అనే వ్యక్తి అక్రమంగా భూమి నాదంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని అనేకమార్లు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడినప్పటికీ తన ధోరణి మార్చుకోవడం లేదని అన్నారు. మహేష్ అక్రమంగా రెండంతస్తుల ఇంటి నిర్మాణం చేపట్టాడని దానికి ఎటువంటి పర్మిషన్లు తీసుకోలేదని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు అక్రమ నిర్మాణం తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు లక్ష్మి తెలిపారు.

## రాష్ట్ర గిరిజన సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులుగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళీమోహన్ లను ఎంపిక చేయడం పట్ల హర్షం


Educate!! Organize!! Agitate!!
All India S.C. / S.T. Aikya Vedhika
Regd. : 396/2009
Srirangapalli Village, Papichettypalli Post, Gudipala Mandal, Chittoor District. A.P. - 517132. India
Srirangapalli Munaswamy, Graduation of Social Work, A.P. State General Secretary
National Dr. B.R. Ambedkar Fellowship Awardee - 2012
Govt. of India Dist. Level Best Youth Awardee - 2001
A.P. Govt. District Level Best Social Service Awardee - 1999
Gudese Devanand, M.A., National President
Mobile : 9063505614
Date: 28.7.2025
SRIRANGAPALLI MUNASWAMY
A.P. State General Secretary
All India SC / ST Aikya Vedhika

**చిత్తూరు నగర ప్రతినిధి జూలై 28 (రిపబ్లిక్ న్యూస్ ) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర షెడ్యూల్ తెగల సంక్షేమ అభివృద్ధి కమిటీలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్ లను పై కమిటీల్లో రాష్ట్రస్థాయి సభ్యులుగా నియమించడం పట్ల ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరంగంపల్లి మునస్వామి చిత్తూరు జిల్లా దళిత సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి గోవిందన్ ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కుమారులు హర్షం తెలియజేసారు.వీరు రాష్ట్ర షెడ్యూల్ తెగల అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఈ తెగల ప్రధానమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ ఎస్సీ శాసనసభ సభ్యులు భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతూ వీరి నియామకములను చేసిన రాష్ట్ర గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేయు చున్నాము.

## ముగిసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్

### ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీ





**రిపబ్లిక్ న్యూస్ కుప్పం జులై 28**
మూడు రోజులుగా జరుగుతున్న ఈ టోనీలో బెంగళూరు జెఆర్సి జట్టు మొదటి బహుమతిని 50001/రూ కొత్తపేట యువ నాయకుడు రాహుల్ కుమార్ అందజేశారు. రెండో బహుమతి 30000/రూ గౌతమ్ చెన్నై జట్టు కు కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అప్పు ముఖేష్ అందజేశారు. మూడోవ బహుమతి 15000/రూ డేంజర్ బాయ్ బిర్రదనపల్లి సర్పంచ్ జె.కె సంతోష్ అందజేశారు. నాలుగో బహుమతి 10000/రూ గెలుపు పొందిన అంబేద్కర్ లెవల్ కు చంద్ర మెకానిక్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీ కంచర్ల శ్రీకాంత్ గారు మాట్లాడుతూ క్రీడాకారులను ఉత్తేజపరచడానికి తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని మరియు దాదాపు 22 కోట్ల రూపాయలతో బెంగళూరు చిన్న స్వామి స్టేడియం తో ఏం మాత్రం తగ్గకుండా ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం అవుతుందని. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞత తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి గోపీనాథ్ మాజీ మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్ ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు గారు మాజీ సర్పంచ్ విజీ ప్రతాప్ మాజీ యువత అధ్యక్షులు చెక్కనతం మణి జెకె సంతోష్ కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముకేష్ మాజీ ఎంపిటిసిలు వేణుగోపాల్ ఆర్ఆర్ రవి టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మునియప్ప ఎక్స్ తిరుపతి గంగమ్మ గుడి డైరెక్టర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు

## కుప్పంలో మున్సిపాలిటీలో సూపర్ పాలన లో తొలి అడుగు





**కుప్పం (రిపబ్లిక్ న్యూస్ )జూలై 28** కుప్పం మున్సిపాలిటీ లో సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హాజరైన కో క్లస్టర్ తిరుమగల్ మరియు కడ,ఆర్గనైజర్, కమిటీ మెంబర్, సుగుణమ్మ మాట్లాడారుచంద్రబాబు నాయుడు చేసినటువంటి అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే తరుణంలో చాలా పార్టీ కోసం కష్టపడుతున్న మహిళలను గౌరవించాలి, అంటున్న ప్రజలు మరియు ఈ కార్యక్రమానికి పాల్గొన్న నాయకులు

## పాత్రికేయులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు.





**కోరుట్ల జగిత్యాల జిల్లా (రిపబ్లిక్ న్యూస్)**కోరుట్ల సూర్య దినపత్రిక పాత్రికేయులు గోరువంతుల నారాయణ కు ఇన్ఫెక్షన్ కారణంగా కాలును తొలగించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో గల నారాయణ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే సీనియర్ పాత్రికేయులు అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలు జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యోదయ స్కూల్ ఆధ్వర్యంలో టొబాకో మరియు డ్రగ్స్ మహమ్మారి గూర్చి విద్యార్థులతో ర్యాలీ





**మెట్ పల్లి : జగిత్యాల జిల్లా (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని సూర్యోదయ హై స్కూల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు టొబాకో మహమ్మారి అవగాహన గురించి విద్యార్థులతో బాబి ర్యాలీ నిర్వహించారు డ్రగ్స్ మరియు టొబాకో వల్ల క్యాన్సరు కిడ్నీలు చెడిపోయి ప్రాణాంత కరమైన వ్యాధులు వస్తాయని కుటుంబాలు విచ్చిన్నమైతాయని వీలైనంత వరకు డ్రగ్స్ కు పొగాకు కు సంబంధించిన పదార్థాలను వాడ రాదని ప్రతి ఒక్కరూ క్యాన్సర్ లాంటి ప్రాణంతకమైన వ్యాధుల నుండి విలువైన జీవితాలను కాపాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూర్యోదయ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# ముందు జాగ్రత్తతో వరద ముప్పును నివారించాలి- బొజ్జ



**నంద్యాల జులై 28 (రిపబ్లిక్ న్యూస్) :**
బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి నిప్పుల వాగు ద్వారా మరియు వెలుగోడు రిజర్వాయర్ స్పిల్ వే గేట్లు ఎత్తి గాలేరు ద్వారా కుందు నదికి విడుదల చేసే నీటిని పదివేల క్యూసెక్కులకు మించకుండా నిలుపు చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని కుందూనది పరీవాహక ప్రాంతంలో వరదలను నివారించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలోఉపాధ్యక్షులు వై యన్ రెడ్డితో కలిసి బొజ్జా మాట్లాడుతూ..శ్రీశైలం వెనక జలాల నుండి కృష్ణా జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు తీసుకొని పోవడానికి అవసరమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కృష్ణా కుడి ప్రధాన కాలువ బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణాలు పూర్తి సామర్థ్యంతో పూర్తి అయినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని వినియోగించుకునే నిర్మాణాల పూర్తి చేయకపోవడం మరియు నిర్వహణ పట్ల పాలకుల నిర్లక్ష్యం రాయలసీమకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం 22 రోజుల క్రితం మొదలుపెట్టి నేడు 31 వేల క్యూసెక్కుల స్థాయికి పెంచారు. కానీ ఈ రోజుకు కూడా గండికోట, మైలవరం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లకు చుక్క నీరు కూడా చేరలేదు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన రిజర్వాయర్లకు 30 టీఎంసీలు నీటిని కూడా తరలించలేక పోయారు. ఇది రాయలసీమ సాగునీటి వ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందనీ ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని సూటిగా ప్రశ్నించారు. ఇదే సందర్భంలో బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి విడుదల చేసిన నీటిలో సుమారు 18000 కేసెక్కులు కృష్ణా జలాలు నిప్పుల వాగు, గాలేరు నది ద్వారా కుందునదికి వదలడం వలన కుందూ పరివాహక ప్రాంతంలో సాగు చేసిన పంటలు మునిగి రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం జరగడమే గాక నంద్యాల ప్రాంతం వరద ముంపుకు గురవుతుందన్న అధికారుల ప్రకటనతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

పాలకులు ఇప్పటికైనా రాయలసీమ అభివృద్ధి పట్ల నిజాయితీతో వ్యవహరించాలని రాయలసీమ సమాజం ఆశిస్తున్నది. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టడం, నిర్మాణాన్ని పూర్తి చేయడం ద్వారా గోరుకల్లు, గండికోట, మైలవరం రిజర్వాయర్లకు మరియు వెలుగోడు రిజర్వాయర్ నుండి మద్రాసు కాలువ సామర్థ్యం పెంచడం ద్వారా బ్రహ్మసాగర్ కు శ్రీశైలం రిజర్వాయర్ వరద రోజులలో నీటిని నింపి రాయలసీమ అభివృద్ధికి దోహదపడాలని బొజ్జా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన దొరశెట్టి సత్యమూర్తి

### బీఎస్పీ పార్టీ నుంచి 100కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి

### రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి -తాండూరు బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు, జూలై 28 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో అందరు కలిసి కట్టు గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు బీఎస్పీ పార్టీకి చెందిన నాయకులు దొరశెట్టి సత్యమూర్తి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీ లో చేరారు. తాండూరు పట్టణంలోని మంతటి పాండయ్య కళ్యాణ మండపంలో సత్యమూర్తి 100 మంది తో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సత్యమూర్తికి, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అందరు కలిసి కట్టు గా పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. అలగే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేలా ఉండాలని అన్నారు. అలాగే సత్యమూర్తి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలన, మృదుస్వభావి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు తనను ఆకర్షితం చేశాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరడం తో సొంతగూటికి చేరుకున్న ఆనందం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు డా. సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, వడ్డె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల, మహిళ అధ్యక్షురాలు గాజుల మాధవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

### సీఈఓ సెట్కూరు వేణుగోపాల్




**నంద్యాల, జూలై 28( రిపబ్లిక్ న్యూస్):**
యువజన సర్వీసుల శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, బైర్లూటి లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో సీఈఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ కె.వేణుగోపాల్ మాట్లాడుతూ పర్యావరణ, ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విశ్వంలో జీవరాశుల మనుగడకు మూలాధారం అయిన గాలి, నేల,నీరు, నింగి, నిప్పు, అనే పంచభూతాలను ప్రకృతే ఈ విశ్వానికి అందించిందని. ప్రకృతి వాతావరణ పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అవసరం అని తెలిపారు.ప్రకృతి రక్షణలో పౌరసమాజం తమ వంతు పాత్ర పోషించాలని, ప్రకృతి రక్షణే మానవాళి రక్షణ అన్నది ఒక నినాదం కాకుండా ప్రజల జీవన విధానం కావాలని భావితరానికి స్వచ్ఛమైన ప్రకృతిని బహుమతిగా ఇద్దాం అని పిలుపునిచ్చారు.

పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, శీఘ్రంగా విస్తరిస్తున్న కార్పొరేటీకరణ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలు మానవుని స్వార్థపరత్వం తో ప్రకృతి విధ్వంసం దిశగా కొనసాగడం శోచనీయం అని, ప్రకృతి మీద ఆధిపత్యం సాధిస్తున్నానే మాయలో పడి మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతిని రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది అన్న వాస్తవాన్ని మరిచిపోవడం వల్ల మానవ జాతి అనేక విపత్తులు ఎదుర్కోవడం గమనార్హం అని మానవుడు చేసే తప్పిదాలు భవిష్యత్ తరాలకు శాపంగా మారకూడదని తెలిపారు.

వ్యవసాయ రంగములో హరిత విప్లవం పేరున విచ్చల విడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం వల్ల పంట దిగుబడి పెరిగింది కాని గాలి, నీరు, నేల కలుషితమైనాయని పలు అధ్యయనాలు వెల్లడించాయని, ఈ క్రిమిసంహారక మందులు రోగ కారకాలు అవుతూ ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా పరిణమించాయని వీటికి తోడు అడవుల నరికివేత, సహజ వనరుల విధ్వంసం, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని నాశనం చేస్తున్నాయని విద్యార్థులకు వివరించారు. విచక్షణా రహితంగా అటవీ సంపదలు ధ్వంసం చేయడం వల్ల 33 శాతం వుండాల్సిన అడవులు నేడు దేశములో 21 శాతానికి మించి లేవని సగటున రోజుకు 333 ఎకరాల అటవీ భూమి అదృశ్యమై పోతున్నట్లు సర్వేలు చెబుతున్నాయని, గాలి కాలుష్యం వల్ల ప్రతి యేటా 70 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తన నివేదికలో వెల్లడించిందని తెలిపారు

ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని. ప్లాస్టిక్ బ్యాగుల స్థానములో జనుపనార సంచులు పేపరు బ్యాగులు వాడాలని పర్యావరణ ప్రకృతి పరిరక్షణకు '3ఆర్' రెడ్యూస్ (తగ్గించడం) తిరిగి వాడటం (రీయూజ్) పునరుద్ధరణ (రీసైక్లింగ్) వంటి పద్ధతులు మనిషి జీవితములో బాగం కావాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

# కొత్తూరులో ఘనంగా నాగుల చవితి




**పాణ్యం, ప్రతినిధి. జులై 28.(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజున నాగుల చవితిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల వీరయ్య శర్మ, నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. గ్రామ ప్రజలతో పాటు చాలా మంది సుదూర ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పుట్టలలో పాలు పోసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉపవాసాలు ఉండి తమ భక్తిని చాటుకున్నారు. ఈ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే స్వామి వారికి ఇష్టమైన నువ్వులతో చేసిన చిమ్మిలి ఉండతోపాటు బెల్లం, పెసరపప్పు, చలివిడి నైవేద్యంగా సమర్పించారు. అలాగే భక్తుల రద్దీ రీత్యా విచ్చేసిన భక్తాదులందరికి కూడా స్వామి వారి దర్శనభాగ్యం కల్పిస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రామక్రిష్ణ మరియు ఆలయ సిబ్బంది భక్తులకు మంచి నీరు మరియు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్నం భోజనం వసతిని దేవస్థానం అన్నదాన సత్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగుల చవితి, నాగుల పంచమిని పురస్కరించుకొని మాట్లాడుతూ పాహి పాహి సర్వరూప నాగదేవ దయామయసత్సంతాన సంపత్తిం దేహిమే శంకర ప్రియ అనంతాది మహానాగ రూపాయ వరదాయచతుభ్యం నమామి భుజగేంద్ర సౌభాగ్యం దేహిమే సదా అంటూ నాగరాజును స్తుతిస్తూ,నాగులచవితి రోజున పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని విశ్వాసం. ఇంకా కుజ, రాహుదోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారు నాగులచవితి రోజున, వచ్చే షష్ఠీ, చతుర్దశిలలో వచ్చే మంగళవారము నాడుగాని, చతుర్దశి బుధవారం కలిసివచ్చే రోజుకాని ఉపవాసముండి, పై మంత్రమును పటించాలి. అనంతరం ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజ చేసి, చలిమిడి, చిమ్మిలి, అరటిపళ్ళు మున్నగునవి నివేదన చేయాలి. ఇలా స్త్రీలు నాగుల చవితినాడు నాగరాజుకు పూజ చేస్తే శుభప్రదమైన సుఖ సంతానము, అదే కన్నెపిల్లలు ఆరాధిస్తే మంచి భర్త లభించునని విశ్వాసము. సౌభాగ్యానికి, సంతాన ప్రాప్తికి సర్పపూజ చేయడం అనాది కాలం నుంచి వస్తోంది. అలాగే నాగుల చవితి రోజున నాగేంద్రునిని శివభావముతో అర్చిస్తే సర్వరోగాలు పటాపంచలై సౌభాగ్యవంతులవుతారు. నాగుల చవితి రోజున సర్పపూజ చేసే వారి వంశం తామరతంపరగా వర్ధిల్లుతుందని పురోహితులు చెబుతున్నారు.

## నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై29రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ లో నూతనంగా ఏర్పడిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స్వాగతం తెలిపిన అనంతరం %=ణూ% చక్రవర్తి గారిని శాలువాతో సన్మానించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు %=ణూ% చక్రవర్తి,మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్, నాయకులు శివకుమార్, శ్రీనివాస్, దస్తగిరి, తదితరులు ఉన్నారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

### రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకరన్ : నేరడిగొండ.

**నేరడిగొండ 28 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**నేరడిగొండ మండలం లో ఆడే గజేందర్ గారి క్యాంపు కార్యాలయం నందు రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర ఇన్చార్జివర్యులు సుభాష్ యాకరణ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి నియోజకవర్గ ప్రతి మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశం ముఖ్య అతిధులుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాకర్ గారు, మరియు రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు % d%బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కావాలంటే ముఖ్యంగా గ్రామాలలో రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన్ ద్వారా ప్రజల్లోకి వెళ్తూ, వారి సమస్యల్ని తెలుసుకొని ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందని ఇది ఒక్క గొప్ప అవకాశం అని ఆసక్తి ఉన్నవారు మండల



కన్వీనర్లుగా , గ్రామ కన్వీనర్లుగా పనిచేయాలని రానున్న రోజుల్లో వారికి పార్టీలో గాని ప్రజల్లోకాని మంచి పేరు వస్తుందని తెలియజేశారు

ఇట్టి కార్యక్రమంలో, బోథ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ లు , బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కోటేష్, బోథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్%d%నేరడిగొండ మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు, ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్%d% బీంపూర్ మండల అధ్యక్షులు కామన్ అశోక్, తలమడుగు మాజీ ఎంపీపీ %d% మండల అధ్యక్షులు కళ్యాణం రాజేశ్వర్, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా ,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, మహిళా సీనియర్ నాయకురాలు మాజీ %శూఎ\% చైర్మన్ ఆడే శిలా మరియు ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి , సిరికొండ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్ , తాంసి మండల అధ్యక్షులు కౌడాల నారాయణ , అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు , మాజీ ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

## వాసు ట్రస్టు వారిచే నోటు పుస్తకాల పంపిణీ



ఐరాల మండలంలో 35 నెం. యర్లంపల్లె, నాగవాండ్లపల్లె, చంగనపల్లె పంచాయతీలోని 7 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని దాదాపు 200 మంది విద్యార్థులకు వాసు ట్రస్టు వ్యవస్థాపకులు సింగపూర్లో స్థిరపడ్డ సంపతి ఈశ్వర్ వితరణ తో ట్రస్టు నిర్వహకులు సూరిమాని రాజారాం నోటు పుస్తకాలు, పలకలు, ఇతర విద్యాసామాగ్రి పంపిణీ చేయడమైనది.
గత 18 సం?గా నిర్వహింపబడుతున్న ఈ కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్స రంలో కూడా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రుషేంద్ర బాబు, దామోదర్ నాయుడు మాట్లాడుతూ వాసు ట్రస్ట్ సేవలను కొనియాడారు. అలాగే వీరి సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, %చీ%. జనార్ధన్, సుధాకర్, చలపతి, గుణసుందరి, కార్తీక్ రాజు పాల్గొన్నారు.

## వీరాపూర్ మాజీ సర్పంచ్ గంగారాం కన్నుమూత



**రాయికల్,జూలై 28:( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలానికి చెందిన వీరాపూర్ గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతగల నాయకుడు బొలిసెట్టి గంగారాం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణవార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఆయన గతంలో సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి ఎన్నో సేవలు అందించారు. ఆయన మృతికి మాజీ సర్పంచులు అల్లకొండ సాయగౌడ్, ఇతర నేతలు తీవ్ర సంతాపం ప్రకటించారు. గంగారాం సేవలు చిరస్మరణీయమని,ఆయన ఆదర్శాలను అనుసరించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు.

## దాతల ఆర్థిక సహాయంతో దహన సంస్కారం



**రాయికల్.జూలై 28:( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాస్ రోడ్ సమీపంలో శిథిలావస్థలో ఉన్న ఇంటిలో అద్దెకు నివసిస్తున్న జాంగీర్ అనే వ్యక్తి, కుటుంబ సహితంగా నిస్సహాయంగా జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రోజు జాంగీర్ మృతి చెందగా,అంత్యక్రియలు నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు దాతల కోసం ఎదురుచూస్తున్నారు.ఈ విషయం తెలిసిన జగిత్యాల వాసి జంగిలి కిషోర్,రాయికల్ కు చెందిన మున్ను మానవతా దృక్పథంతో స్పందించి రూ.4000 ఆర్థిక సహాయం అందజేశారు. వీరి సహాయంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు మార్గం సుగమమైంది.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి కి వినతి



**రాయికల్. జూలై 28.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా భవన్లో మాజీ మంత్రివర్యులు ఈ జీవన్ రెడ్డి గారికి యువజన కాంగ్రెస్ నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20% సీట్లు కేటాయించాలని కోరడం జరిగింది మాజీమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బలమని తెలియజేశారు రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20% సీట్లు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్, పుప్పాల రాజశేఖర్,కాటిపెల్లి రాజశేఖర్ రెడ్డి,చీటీ వినయ్ కుమార్, ఎంబారి సురేష్ ,కొంద్ర ప్రమోద్ ,జోగినిపల్లి వినోద్ బండారి మధు, భోగ సందీప్,మహమ్మద్ షకీర్, బొద్దుల శివ కుమార్,బాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సబ్ కలెక్టర్ గారిని మర్యాదపూర్వాంగా కలిసిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై29రిపబ్లిక్ న్యూస్** నారాయణాఖేడ్ నియోజకవర్గంనారాయణాఖేడ్ నియోజకవర్గనికి నూతన సబ్ కలెక్టర్ గా నియమితులైన ఎన్.ఉమాహారతి గారిని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్,తహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

# హత్యోదంత ఘటనల దర్యాప్తును వేగవంతం చేయాలి

### నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి -ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ డిమాండ్

**అనంతపురం క్రైమ్ , జులై 28 (రిపబ్లిక్ న్యూస్ ):**
మహిళా సమాఖ్య రాష్ట్ర పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతీ ప్రసాద్ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ కర్ణాటక ధర్మస్థలం దేవస్థానం జరిగిన ఘటనను ఖండిస్తూ ఘటనకు పాల్పడిన మొదటి ముద్దాయిలు బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘపరివార శక్తులు వీరిని వెంటనే సరైన శిక్ష విధించాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్ణాటక ధర్మస్థలం లోని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం
గత వారం రోజులుగా వెలుగు లోకి వస్తున్న కర్ణాటక రాష్ట్రం లోని మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో వందలాది మంది యువతులు, మహిళలపై దారుణమైన అత్యాచారం, హత్యోదంతం ఘటనలు భయానకం తో పాటు తీవ్రమైన ఆవేదనను, ఆందోళనను కల్గిస్తున్నాయినీ, ఈ హత్యోదంత ఘటనలపై సమగ్ర దర్యాప్తును జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ డిమాండ్ చేశారు. హత్యోదంత పరంపర మనసును కలిచి వేస్తుందని, ఆశ్రమాల పేరుతో, ఆలయాల పేరుతో,ఆధ్యాత్మిక చింతన పేరుతో, భక్తి పేరుతో మహిళలను వంచిస్తూ,సమాజంలో పెద్ద మనుషులుగా మతగురువులుగా, చెలామణి అవుతూ మహిళల మాన ప్రాణాలను హరించివేస్తున్నారన్నారు. అయితే తమకున్న అధికార బలం అండబలం, డబ్బు పలుకుబడితో చేసిన నేరాలు బయట పడకుండా నిర్దోషులుగా చెలామణి అవుతున్నారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ధర్మస్థల ఉదంతాలేనన్నారు. 1998 నుండి 2014 వరకు దాదాపు 500 పైగా అమ్మాయిలు శవాలు పూడ్చిపెట్టారంటే ఆరాష్ట్ర ప్రభుత్వం , పోలీసు అధికారులు చూపిన నిర్లక్ష్యం కనిపిస్తుందని,ధర్మస్థల యాజమాన్యం నేరాల సాక్ష్యాధారాలను కూడా లేకుండా చేశారని,ప్రభుత్వంను కూడ తమ కనుసన్నలలో ఉండేలా చేసుకున్నారనే అభిప్రాయం కలుగుతోందన్నారు.ఈ కేసు మొదట జూన్ 22న, దాదాపు ఒక నెల క్రితం వెలుగులోకి వచ్చిందినీ,ప్రభుత్వం ఆలస్యంగా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. జూలై 14న మాత్రమే విజిల్ బ్లోవర్ అయిన మాజీ పారిశుద్ధ్య కార్మికుడు బయటకు వచ్చి తను చేసిన పాపాలను చెప్పుకోవాలి అనే భావంతో తనతో బలవంతంగా ఖననం




చేయించిన మృతదేహాలను బయటకు తీయమని కోరాడు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు పారిశుద్ధ్య కార్మికుడి ఒప్పుకోలు స్టేట్మెంట్ లో లైంగిక దాడులు, హత్యలు, ఖననాలు , దహన సంస్కారాల యొక్క భయంకరమైన వివరాల వెల్లడి సభ్యసమాజం భయం తో నివ్వెర పోయేలా వుందన్నారు.1998 నుండి 2014 వరకు వందలాది మందిపై అత్యాచారాలు, హత్యలు, దహనం లేదా ఖననం చేయబడుతున్నాయని, ఇప్పటివరకు అది వెలుగులోకి రాకపోవడం దిగ్భ్రాంతికర మాన్నారు. 2014 తరువాత ఇంకెన్ని జరిగాయో, తలుచుకుంటే భయంగా ఉందన్నారు. కొంతమంది తల్లిదండ్రులు ఫిర్యాదులు చేసినప్పటికీ ధర్మస్థల పోలీసులు పూర్తిగా ఉదాసీనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సౌజన్య, అనన్యాబట్ మిస్సింగ్ విషయం లో పోలీస్ సమగ్ర దర్యాప్తు చేసి నిజానిజాలు బయటకు తీసి దోషులకు శిక్ష లు పడే విధంగా చేసివుంటే వుంటే కొన్ని అనర్థాలు అగేవి అన్నారు.ముఖ్యంగా ధర్మస్థల పోలీస్ స్టేషన్‌లో నమోదైన తప్పిపోయిన వారందరి స్థితి నివేదికను తయారు చేయాలినీ, ఇది ధర్మస్థల ఆలయ ట్రస్ట్ యొక్క ప్రభావం , శక్తిని , రాజకీయ శక్తికి వారి సామీప్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తుందనీ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయడం , నిందితులు ఎంత శక్తివంతులైనా శిక్ష నుండి బయటపడకుండా చేయాలనే రాజ్యాంగ విధిని తప్పకుండా నెరవేర్చాలనీ ,ట్రస్ట్ ల పేరుతో ఆశ్రమాల పేరుతో నడుస్తున్న సంస్థల కార్యకలాపాలపై పోలీస్ అధికారులు నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. భేటీ బచావో, బీటీ పడావో అనే బీజేపీ నినాదం అమ్మాయిలని అనుభవించండి,చంపండి పూడ్చి పెట్టండి. అనుకునే విదంగా ఉందని హిందువునని గర్వించు. హిందువుగా జీవించు అంటూ ప్రచారం చేసే బీజేపీ హిందూత్వ ముసుగులో మహిళల మాన ప్రాణాలను దోచుకోవడమే ప్రధానంగా పెట్టుకున్నట్లు ఈ ఘటన లో అర్థమవుతుందని బిజేపీ నాయకులే మంజునాథ్ దేవాలయం ట్రస్టీలు గా ఉన్నారని వారి కనుసన్నల్లోనే ఈ అరాచకాలన్నీ జరిగాయని తెలుస్తున్నది.ఇదే కాదు గతం లో ఆంధ్రప్రదేశ్ లో పుట్టపర్తి, విశాఖపట్నం, మహారాష్ట్ర,కర్ణాటక, పలు రాష్ట్రాల్లో బాబాల పేరుతో,స్వామీజీ ల పేరుతో, బ్రహ్మ కుమారిల పేరుతో ఆధ్యాత్మిక గురువులు పేరుతో అమ్మాయిల ను వంచించి వెలుగులోకి వచ్చిన కేసులు కోకొల్లలు. వీటి మీద ప్రభుత్వాలు నిఘా ఉంచక పోవడం వల్ల ఇటువంటి అరాచకాలకు అంతులేకుండా ఉందన్నారు.ధర్మస్థల ఉదంతం పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి,దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఉదంతాన్ని బయట పెట్టిన పారిశుద్ధ్య కార్మికుడు విజిల్ బ్లోయర్ కు అతని కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. నిందితులు సాక్ష్యాలను నాశనం చేయకుండా ఉండేలా మృత దేహాలను వెంటనే వెలికి తీసేందుకు ఆదేశాలు ఇవ్వాలనీ, పిర్యాదు దారులకు, పరిశుధ్య కార్మికుడు విజిల్ బ్లోయర్ తరుపు న్యాయవాదులకు రక్షణ భద్రత కల్పించాలనీ రాజకీయ జ్యోక్య లేకుండా సిట్ తన దర్యాప్తు సమగ్రంగా నిర్వర్తించడానికి అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు యశోదమ్మ జానకి గౌరవ అధ్యక్షులు కమ్మక్క సింగనమల నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మీదేవి ఆజ్ బి అరుణ గీతాంజలి శ్యామల లలిత రాములమ్మ రిశింగమ్మ రమాదేవి వెంకటలక్ష్మి పుల్లమ్మ స్వాతి రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి లో నిరుపయోగంగా ట్రై సైకిళ్లు.. పంపిణీ చేసేది ఎప్పుడు?



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై29రిపబ్లిక్ న్యూస్:**సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో దివ్యాంగులకు పంపిణీ చేయాల్సిన ట్రై సైకిళ్లు ఏడాదికి పైగా నిరుపయోగంగా ఉన్నాయి. ట్రై సైకిళ్లు మూలకు పడడంతో తుప్పు పట్టి పాడవుతున్నాయని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పంపిణీ చేయాలని మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అధికారుల స్పందించి అర్హులైన దివ్యాంగులను గుర్తించి ట్రై సైకిళ్లు పంపిణీ చేయాలని కోరుతున్నారు.

## సిగాచీ బాధితులకు న్యాయం చేయాలి

### : మాజీ మంత్రి హరీశ్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై29రిపబ్లిక్ న్యూస్**
పఠాన్ చెరువు నియోజకవర్గం లోసిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిగాచీ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పరిహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 86 ఫిర్యాదులు

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, జులై 28, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 86ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ




కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.
**ఫిర్యాదులలో కొన్ని** :నంద్యాల జిల్లా చిన్న భోదనం గ్రామం చాగలమర్రి మండలం కు చెందిన దావీదుకి మేము ముగ్గురం సంతానం నాకు తెలియకుండా నాకు రావలసిన భూమిని మా తమ్ముడు రెవెన్యూ రికార్డు నందు ఎక్కించుకొని పట్టాదారు పాస్ పుస్తకం పొందాలని సదరు భూమిని వేరే వ్యక్తికి కౌలుకిచ్చి నన్ను పొలంలోకి వెళ్లకుండా చేస్తున్నాడని నాకు న్యాయం చేయండని చిన్న బోధనం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. నా పేరు రవికుమార్ నేను డ్రైవర్ గా పనిచేయుచున్నాను. నాకు ఏపీ 21 ఏక్యూ.7070 నంబర్ గల కారు ఉంది. నంద్యాల పట్టణంలోని చామకాల్వ వద్ద ఉన్న ట్రావెల్ ఆఫీస్ లో చెన్నకేశవులు అనే వ్యక్తి పరిచయం కావడం జరిగింది. నేను నీ కారు కొంటాను అని ట్రైల్ రన్ చేస్తాను అని కారు తీసుకుని వెళ్లి ఇప్పటివరకు కారు ఇవ్వకుండా ఉన్నాడు. నాయందు దయ ఉంచి నాకు కారు తిరిగి ఇప్పించి నాకు న్యాయం చెయ్యండని రవికుమార్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# శ్రీ కామేశ్వరీ దేవి అలంకరణ కోసం గాజులు బహుకరణ





**మహానంది, జూలై 28, (రిపబ్లిక్ న్యూస్)**శ్రావణ మాసం సందర్భంగా మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి శుక్రవారం గాజుల అలంకరణ నిమిత్తం నంద్యాలకు చెందిన పలువురు భక్తులు గాజులు అందించారు. వెంకటసుబ్బమ్మ, శ్రీలక్ష్మి, సూర్యకళ, రాజ్యలక్ష్మి మిత్ర బృందం సోమవారం ఆలయానికి వచ్చి ఏఈఓ ఎరమల మధు, ఆలయ ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, అర్చకులు లంకా పూర్ణానంద శర్మ, మూలస్థానం సుబ్బయ్య శర్మ లను కలిసి రూ. 10 వేలు విలువైన గాజులు సమర్పించారు. దాతలకు ఆలయ అర్చకులు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

# మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 1800-1027-222కు సమాచారం ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి




**నంద్యాల, జూలై, 28( రిపబ్లిక్ న్యూస్) :-**మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....పిల్లల అక్రమ రవాణాకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతుందని తెలిసి నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి లేదా 1800- 1027-222 కు సమాచారం ఇస్తే వెంటనే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే బాలల రక్షణ కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం, ప్రతి సంవత్సరం జూలై 30న జరుపుకుంటున్నామన్నారు. ఆ రోజున మానవ అక్రమ రవాణాపై వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మానవ అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరంగా పరిగణించాలన్నారు. దీనికి బాధితులుగా స్త్రీలు, పిల్లలు, వలసదారులు మరియు ఇతర బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉంటారన్నారు. అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అవగాహన కల్పించి, బాధితులకు సహాయం చేయాలని తెలిపారు. జిల్లాలో హెల్త్ ఎడ్యుకేషన్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి మానవ అక్రమ రవాణా పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.అనంతరం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ...మోసం గ్యారెంటీ

## రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం- శిల్పా రవి

**నంద్యాల జూలై 28( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 39, 40,41, 42 వార్డులకు సంబంధించి బాబు సూరిటి - మోసం గ్యారంటీ కార్యక్రమం రోజాకుంట శాదిఖాననందు నిర్వహించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం 2024 ఎన్నికలలో అమలు చేయలేని హామీలను గుప్పించి ప్రజలను మోసం చేశారని సంక్షేమ పథకాలు అందించాలంటే ఆంధ్రప్రదేశ్ను అమ్మాలంటూ రాష్ట్ర మంత్రి మాట్లాడుతున్నారు కూటమి ప్రభుత్వం ఎల్లో బుక్కులో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రెడ్డి బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు..
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు ఆడబిడ్డ నిధి అమలు చేస్తామని చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని కూటమి ప్రభుత్వంలో ఉన్న ముఖ్య నేత మంత్రి ఆచ్చెనాయుడు వ్యాక్యలు ఎంతో హాస్యాస్పందంగా ఉందని, మహిళలను కించపరిచే వ్యాక్యలను చేయడం కూటమి నేతలకు తగదని ముండిపడ్డారు. తల్లికి వందనం



పథకాన్ని అమలు చేస్తున్నామని చెబుతూ కేవలం కొంత మందికి మాత్రమే అరకొరగా ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల నాడు చెప్పిన కూటమి ప్రభుత్వ నేతలు నేడు కేవలం ఆయా జిల్లాలకు పరిమితం చేయడం మహిళలను మోసం చేయడం అని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని మోసం చేసి అధికారం చేపట్టిన కూటమి నేతలను సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరితే అడిగిన వారి నాలుక మందం అని అవమానకరంగా మాట్లాడటం సరికాదన్నారు. సాధ్యంకాదని తెలిసికూడా సూపర్ సిక్స్ పథకాలను ఎరగా చూసి అధికారంలోకి వచ్చి ప్రజలను నేట్టేట ముంచారని ఆరోపించారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారని, సంపద సృష్టిస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు నేడు ఎక్కడికి పోయాయని విమర్శించారు. సాధ్యం కాని పథకాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి మోసం చేశారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ కక్షపూరితంగా వైఎస్సార్సీపీ నేతలను, ప్రభుత్వ ఉన్నత అధికారులను, సోషల్ మీడియా ప్రతినిధులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న ఆరాచకాలను, మోసాలను, దుర్మార్గులను, అవినీతిని, అమలుకు నోచోని సూపర్ సిక్స్ పథకాల గురించి, రాష్ట్రంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలకు తెలియజేయాలని ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తలను, నాయకులను కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా. శశికలారెడ్డి, కౌన్సిలర్స్ గొల్ల లక్ష్మీదేవి,పున్న రాజేశ్వరి, ఎస్ పి శిరీష, మాజీ కౌన్సిలర్స్ లక్ష్మి నారాయణ,పున్న శేషయ్య, కిరణ్ కుమార్, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మాదిగల భవిష్యత్ ఎమ్మార్పీఎస్ జెండా

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 28, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు గ్రామంలో సోమవారం నాడు ఎంఆర్పిఎస్ సమావేశం మండల అధ్యక్షుడు బొగ్గుల మహేంద్ర బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, పద్మశ్రీ డాక్టర్ మాదిగ మందకృష్ణ ఆదేశాల మేరకు ఓర్వకల్లు మండలంలో ముఖ్య నాయకులు మాట్లాడుతున్న ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు రాచపూడి ఆనంద్ మాదిగ కర్నూలు జిల్లా



అధికార ప్రతినిధి ఎంఎస్పీ మాదిగ కాశీ పోగు సూరి ఓర్వకల్లు మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగాలని అదేవిధంగా ఆగస్టు 16వ తేదీన మాదిగ మందకృష్ణ కర్నూల్ కి విచ్చేయుచున్నారు ఆ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని చెప్పెసి ఓర్వకల్లు మండలం ముఖ్య నాయకులతో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదిగ గుండమయ్య అలాగే తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సన్మానం ..

**మహానంది ,జులై 28, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలం మహానంది గ్రామం గ్రామ సచివాలయం లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు సివి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇంతకాలం స్థానిక ప్రజలకు ఎంతో మంచి పనులు చేసి గుర్తింపు తెచ్చుకున్నారని ఇకపై



కూడా ఇలాగనే గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు టిడిపి నాయకులు మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, నారాయణ యాదవ్ , స్వామి రెడ్డి,వడ్డే కైలాస్, పటాల శీను, చల్ల రాము సచివాలయం సిబ్బంది పంచాయతి సెక్రటరీ భాస్కర్ ,అజయ్ కుమార్, లోకేష్, మారుతి,తదితరులు పాల్గొన్నారు .

# అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జూలై 28( రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలోని అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా బాధితుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లు ప్రజల నుంచి అర్జీలు



స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఇవ్వాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై 233 దరఖాస్తులను అర్జీదారులు కలెక్టర్ కు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా పీ4

**జిల్లాకు ఇచ్చిన పి4, లక్ష సాధనకు అధికారులు కృషి చేయాలి**

**జిల్లాకు పుష్కలంగా యూరియా ఎక్కడా యూరియా సమస్య రాకూడదు**

**సంక్షేమ వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల, జూలై 28 (రిపబ్లిక్ న్యూస్)::**
జిల్లాలో పి4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించి పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం జరుగుతుందని జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పి4, లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లోపలు అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పి4, కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇది నిరంతరం కొనసాగే కార్యక్రమమని ఈ కార్యక్రమాన్ని అధికారులందరూ సీరియస్ గా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.
నంద్యాల జిల్లాలో మొత్తం 42,937 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సి ఉండగా అందులో 41,613 కుటుంబాలు దత్తత తీసుకోవడం జరిగిందని ఇంకా 1,324 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సి ఉందన్నారు. కావున జిల్లాకు కేటాయించిన




లక్ష్యాన్ని అధిగమించి ప్రతి ఒక్క బంగారు కుటుంబానికి సాయం చేసి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని ప్రతి ఒకరు సీఎం గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడంలో మన జిల్లా ఆరవ స్థానంలో ఉందని జిల్లాను మొదటి స్థానంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
జిల్లాలో ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ 10 సంవత్సరాలకు ఒకసారి ఆధార్ అప్డేషన్ తప్పకుండా చేయించుకోవాలన్నారు. సిటిజన్ ఈ కేవైసీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.
ప్రభుత్వం బర్త్ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని బర్త్ సర్టిఫికెట్ ల రిజిస్ట్రేషన్ లు పెండింగ్ లేకుండా చూడాలన్నారు.
రైతులు అధిక మోతాదులో యూరియాను వాడకూడదని ఎక్కువ యూరియా వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. పంట పండేసరికి మొత్తం మూడు బ్యాగులు వేస్తే సరిపోతుంది.. కానీ ఇక్కడ 6,7 బ్యాగులు యూరియా వేయడం జరుగుతుందన్నారు. ఎక్కువ మోతాదులో పంటలకు యూరియా వేయడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అవసరం మేరకు మాత్రమే పంటలకు యూరియా వాడాలన్నారు. యూరియా ఎక్కువగా వేయడం వల్ల సకల రోగాలు వచ్చే అవకాశం ఉందన్న మెసేజ్ ప్రతి ఒక్క రైతుకు, ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.
మనం నదీ పరివాహక ప్రాంతంలో ఉన్నామని ప్రస్తుత వర్షాకాలంలో ఎక్కువ వాటర్ వచ్చి ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కుందు పరివాహక ప్రాంతంలో 72 గ్రామాలు ఉన్నాయన్నారు. వీరు జాగ్రత్తగా ఉండాలన్నారు.
జిల్లాలో ఉన్న సంక్షేమ వసతి గృహాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. అలా ఉండటం వల్ల పిల్లలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు.
ఈమధ్య ఆళ్లగడ్డ మండలం, పడగండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ మండల ప్రాథమిక ఆదర్శ పాఠశాలను విసిట్ చేయడం జరిగిందని ఈ పాఠశాల ముందు మొత్తం మురికి నీటితో నిండి విద్యార్థులు లోపలికి రావాలంటే మురికి నీరు అంతా తొక్కుకుంటూ రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆ పాఠశాల పక్కన ఉన్న ఇంటి వారు బట్టలు ఉతికిన నీరంతా పాఠశాల ముందుకు వదులుతున్నారని ఒకరి ఇంటి మురికి నీరు మరొకరి ఇంటి మీదికి వెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల ముందరికి మురికి నీరు వస్తుంటే ఉపాధ్యాయులు అధికారులు చూస్తూ ఉండడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.

# రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ (ర్యాంప్) ద్వారా యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

## క్యాంపులు నిర్వహించి పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనివ్వండి -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

**నంద్యాల, జూలై, 28( రిపబ్లిక్ న్యూస్) :-**
సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల పెంపుదలకు రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ (ర్యాంప్) కార్యక్రమాలు నిర్వహించి యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకి సంబంధించిన రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ (ర్యాంప్) కార్యక్రమంపై జిల్లా, మండల స్థాయి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల పెంపుదలకు రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ (ర్యాంప్) అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వివిధ మండలాలలో




క్యాంపులను నిర్వహించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పారిశ్రమల స్థాపనకు చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జులై 30వ తేదీన నంద్యాల, ఆగస్టు 6వ తేదీన డోన్, ఆగస్టు 12వ తేదీ నంద్యాల, 13వ తేదీ ఆళ్లగడ్డ, 19వ తేదీ బనగానపల్లి, 20వ తేదీన నందికొట్కూరు, 26వ తేదీన పాణ్యం, 28వ తేదీన బేతంచెర్ల, సెప్టెంబర్ 3వ తేదీన డోన్, 9వ తేదీన ఆళ్లగడ్డ, 10వ తేదీన ఆత్మకూరు, 16వ తేదీన నంద్యాల, 17వ తేదీన కొలిమిగుండ్ల, 18వ తేదీన బనగానపల్లి, 24వ తేదీన బేతంచెర్ల, 25వ తేదీన పాణ్యం మండలాలలో క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాలను సజావుగా నిర్వహించడానికి సంబంధిత నియోజకవర్గాల విజన్ ప్లాన్ అధికారులనే స్పెషల్ ఆఫీసర్లుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు మెరుగైన అవకాశాలు ఉంటాయన్నారు. అదే విధంగా కార్యక్రమంలో ఎంఎస్ఎంఈలు, మహిళా పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు, హార్టికల్చర్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం ఎస్.మహబూబ్ బాషా, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com